క్లుప్తంగా

ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

మంగళగిరి: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి లావణ్య ఉగాది శుభాకాంక్షలు సోమవారం తెలిపారు. ఉగాది పర్వదినాన్ని అందనూ ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే సుచరిత శుభాకాంక్షలు

తాడికొండ: నియోజకవర్గ ప్రజలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత సోమవారం ఒక ప్రకటనలో ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త జీవితం, కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలు నెరవేరి శాంతి, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

మేడికొండూరు: మండల పరిధిలోని పేరేచర్ల గ్రామ శివారులోని కైలాసగిరి కొండ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన మట్టి తవ్వకాలను తహసీల్దారు రాజ్యలక్ష్మి సోమవారం అడ్డుకున్నారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. పేరేచర్లకు చెందిన కొందరు మట్టి తరలిస్తున్నారని తహసీల్దారుకు సమాచారం అందింది. ఆమె గ్రావెల్ ప్రాంతాన్ని పరిశీలించి మట్టి తవ్వుతున్న ప్రొక్లెయిన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రొక్లెయిన్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించారు. బాధ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాడికొండలో విస్తృత ప్రచారం



తాడికొండ: తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే మేకతోటి సుచరిత కుమారుడు హర్షిత్ పేర్కొన్నారు. సోమవారం తాడికొండ చింతచెట్టు ప్రాంతం, స్వరాజ్యనగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి, ఉప సర్పంచి ఉయ్యూరు వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వరరెడ్డి, యార్డు డైరెక్టర్ నల్లిబోయిన శ్రీనివాసరావు, మండల సేవాదళ్ అధ్యక్షుడు బెజ్జం సాయిప్రసాద్, పంచాయతీ రాజ్ విభాగం వి.నరసింహారావు, తుమ్మల తిరుపతి రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లంపాటి రాఘవరెడ్డి, మాజీ యార్డు చైర్మన్ రాచకొండ సాంబశివరావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల నరసింహారావు పాల్గొన్నారు.

ఫ్యాన్ ప్రభంజనం తథ్యం

- ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే)
- సమ సమాజ సంస్కర్త సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- బీసీ మహిళ లావణ్యకు అందరూ అండగా నిలవాలి
- 10వ వార్డులో ఎన్నికల ప్రచారం
- పాల్గొన్న ఎమ్మెల్సీ హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కమల



ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య, ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ హనుమంతరావు తదితరులు

మంగళగిరి: రానున్న ఎన్నికలలో ఫ్యాన్ ప్రభంజనం తథ్యమని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి(ఆర్కే) ధీమా వ్యక్తం చేశారు. పట్టణంలోని 10 వ వార్డులో సోమవారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి మురుగుడు లావణ్య ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ టీడీపీ పాలనలో మూడు శాఖలకు మంత్రిగా ఉన్న లోకేష్ నియోజకవర్గానికి చేసింది ఏమిటో చెప్పాలని నిలదీశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన అనంతరం తాను చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని, తాను చేసిన అభివృద్ధి పనులలో చేనేత భవనం, గౌతమ బుద్ధా రోడ్డు విస్తరణతో పాటు అనేక రోడ్ల నిర్మాణాలు, గ్రావెల్ రోడ్లు, వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌లు, సామాజిక భవనాలు నిర్మాణం, మగ్గాల షెడ్లు ఇలా ఎన్నో పనులు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఆర్కే ఏమి చేశారని లోకేష్ అనడం ఆయన అజ్ఞానానికి నిదర్శమన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలకు అనుగుణంగా సమసమాజం కోసం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. అందులో భాగంగా మంగళగిరి నియోజకవర్గ టికెట్ బీసీ మహిళ, విద్యావంతురాలు అయిన లావణ్యకు కేటాయించారని, పెత్తందార్లకు పేదలకు జరుగుతున్న యుద్ధంలో పేదలను గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డబ్బు సంచులతో గెలవాలని చూస్తున్న టీడీపీకి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. వైఎస్సార్ సీపీ అభ్యర్థి లావణ్య మాట్లాడుతూ విజిటింగ్ ప్రొఫెసర్‌గా మూడు రోజులు మంగళగిరి, మూడు రోజులు హైదరాబాద్‌లో ఉండే లోకేష్ కావాలా.. లేక ఇరవై నాలుగు గంటలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే తాను కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ఎమ్మెల్యే కాకముందే జెడ్ క్యాటగిరి సెక్యూరిటీతో నలభై మంది పోలీసుల బందోబస్తుతో తిరుగుతుండగా సొంత పార్టీ కార్యకర్తలు కలవడానికే అవకాశం లేదని, ఇక గెలిస్తే ప్రజల సమస్యలు చెప్పుకోవాలంటే ఎలా కలుస్తారని ప్రశ్నించారు. సీఎం జగనన్న తమపై నమ్మకం ఉంచి సీటు కేటాయించగా ఎమ్మెల్యే ఆర్కే అన్న అండతో లోకేష్‌పై విజయం సాధించి మంగళగిరి సీటును సీఎం జగనన్నకు బహుమతిగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మునగాల మల్లేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు ఆకురాతి రాజేష్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎండీ ఫిరోజ్, మాజీ మార్కెట్ యార్డు చైర్ పర్సన్ దొడ్డక శివపార్వతి, స్థానిక వార్డు నాయకులు దినేష్, వెంకటేశ్వరరావు, శంకర్, తిరుమలశెట్టి శ్రీను, పడవల శ్రీను, కొల్లి శివయ్య, పార్టీ సీనియర్ నాయకులు ఈపూరి ఆదామ్, గూండా మధు, మాచర్ల శ్రీనివాసరావు, దామర్ల కుబేరస్వామి, ఊట్ల సాంబశివరావు, గోలి కస్తూరి, దొడ్డక కృష్ణ పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చేసుకుందాం

ఎమ్మెల్యే మేకతోటి సుచరిత

ఫిరంగిపురం: అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకతోటి సుచరిత పేర్కొన్నారు. మండల కేంద్రంలోని 6,7,8 వార్డులలో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సుచరిత మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభంజనం వీస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఏ సభలో పాల్గొన్న ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. గడిచిన ఐదేళ్లలో ప్రజలకు అందించిన పాలన అందుకు నిదర్శనమని చెప్పారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశారని వివరించారు. అందుచేతనే మళ్లీ రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారం చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటుతో ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందేలా చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతోందని చెప్పారు. తొలుత విజయదుర్గా మాత ఆలయం వద్ద పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నగరేశ్వర స్వామి, కోదండ రామాలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కె.చిన్నప్పరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు నన్నం సునీత, చిట్టా అంజిరెడ్డి, పి.జేమ్స్ఇన్నయ్య, సయ్యద్ హబీబుల్లా, డి.నరేంద్రకుమార్, జి.మధు, జి.చంద్రం, షేక్ అబ్దుల్ గఫార్, టి.కృష్ణ, తిరుపతిరెడ్డి, ఎం.సుధాకరరెడ్డి, పాలపాటి రఘు, రామమోహన్‌రెడ్డి, డి. మెల్కియా, వై.యల్లారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వై.పాపిరెడ్డి, బి.అంజిరెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, కె.బ్రహ్మారెడ్డి, చౌడయ్య, నాగరాజు, పి.చిన్న, హేమలతారెడ్డి, దేశం అంజిరెడ్డి, కె. అప్పిరెడ్డి, మస్తాన్‌వలి, షేక్ గౌస్, ఓ పిచ్చిరెడ్డి, శివ, షేక్, మీరా, బి.బుజ్జి, ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.



ఆర్యవైశ్య సంఘ నాయకులతో ఎమ్మెల్యే సుచరిత

ఈనెలాఖరు వరకు పన్ను రాయితీ

మంగళగిరి: కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను చెల్లించే వారు ఈనెలాఖరు వరకు ఐదు శాతం రాయితీ పొందవచ్చని కార్పొరేషన్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని సచివాలయం, కార్పొరేషన్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటలకు వరకు పన్ను చెల్లించే అవకాశం ఉందని చెప్పారు.

నేటి నుంచి వసంత నవరాత్రోత్సవాలు

తాడేపల్లిరూరల్: కార్పొరేషన్ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై వసంత నవరాత్రోత్సవాలు మంగళవారం నుంచి నిర్వహించనున్నట్లు జీయర్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళాశాసనాలతో 17వ తేదీ వరకు క్రోధి నామ సంవత్సర వసంత నవరాత్రోత్సవములు నిర్వహించనున్నామని చెప్పారు. ఉగాది పండుగ సందర్భంగా ఉదయం 8 గంటలకు అభిషేక మహోత్సవం, 11 గంటలకు క్రోధి నామ సంవత్సర పంచాంగ శ్రవణం, 17వ తేదీ ఉదయం 9.30 గంటలకు శ్రీ సీతారామచంద్రులకు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆ ప్రకటనలో కోరారు.

కోదండరామునిగా నృసింహస్వామి..

మంగళగిరి: నగరంలోని శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆస్థాన అలంకారోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి కోదండరామునిగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవాన్ని ఆలయ ఈఓ ఏ రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.

ప్రతి బూత్‌లో వసతులు క్షుణ్ణంగా పరిశీలించాలి

మంగళగిరి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జేసీ రాజకుమారి

తాడేపల్లిరూరల్: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని, ప్రతి బూత్‌లోనూ మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా సౌకర్యాలు కల్పించాలని మంగళగిరి రిటర్నింగ్ అధికారి, గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లిలో పోలింగ్ బూత్‌లను సోమవారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలను సమన్వయం చేసుకుని తాగునీటి సౌకర్యం, క్యూ లైన్ల ఏర్పాటు, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.



అధికారులతో మాట్లాడుతున్న జేసీ రాజకుమారి

బూత్ లెవల్ అధికారులు సంబంధిత పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ రోజున ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు. ఆమె వెంట ఎంటీఎంసీ డెప్యూటీ కమిషనర్, మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ ఎలక్ట్రోల్ అధికారి బిక్కిరెడ్డి శివారెడ్డి, ఏఈ ఉన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

తాడికొండ రిటర్నింగ్ అధికారి గంగరాజు

తాడికొండ: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తాడికొండ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణాధికారి ఎం.గంగరాజు పేర్కొన్నారు. సోమవారం తాడికొండ షిరిడి సాయి పర్తిసాయి మందిర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీలు, బీఎల్ఓలు, ఎన్నికలాధికారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రశాంత పోలింగ్ నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని, గ్రామాల్లో వివాదాలకు తావు లేకుండా సఖ్యతగా వ్యవహరించాలని కోరారు. కక్ష పూరితంగా వ్యవహరించడం, అల్లర్లు సృష్టించడం వంటివి చేసే వ్యక్తులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రౌడీషీటర్లు, వివాదాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసు శాఖ నిఘా ఉంటుందని చెప్పారు. ఏమైనా ఇబ్బందికర పరిస్థితులు గ్రామాల్లో ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఎన్నికల నిబంధనలు కఠినతరంగా ఉంటాయి కనుక అధికారులు కూడా నిబంధనల మేరకు మాత్రమే నడుచుకోవాలని, రాజకీయ పార్టీలకు, కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. ఉద్యోగులు రాజకీయ పార్టీలకు కొమ్ముకాసినట్లు తెలిస్తే సస్పెన్షన్ వేటు పడుతుందని, దాని ప్రభావం వలన తిరిగి విధుల్లో చేరాలంటే ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇవ్వాల్సి ఉంటుంది కనుక అప్రమత్తంగా వ్యవహరించాలని ఉద్యోగులకు సూచించారు. పోలింగ్ స్టేషన్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. పరిసర ప్రాంతాల్లో రాళ్ల కుప్పలు, కర్రలు వంటివి అందుబాటులో లేకుండా చూడాలన్నారు. సమస్యాత్మక గ్రామాల్లో ముందస్తు చర్యలు తీసుకొని వివాదాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మదుసూధనరావు, సీఐ సీహెచ్ ప్రభాకర్, ఎంపీడీఓ అనూరాధ, డెప్యూటీ తహసీల్దార్ కాకుమాను ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల నిర్వహణాధికారి గంగరాజు

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలు

తాడేపల్లిరూరల్: 'వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వలంటీర్ వ్యవస్థ తీసుకొచ్చిందని, టీడీపీ జన్మభూమి కమిటీల్లాగా పేదలను మోసం చేయలేదు, కుల, మత, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించింది. మాలాంటి వారిని ప్రతిపక్షం నోటికి వచ్చినట్లు మాట్లాడడం బాధాకరం' ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గెలుపుకోసం మేము కూడా ప్రచారం నిర్వహిస్తాం. అందుకే వలంటీర్లుగా రాజీనామా చేస్తున్నట్లు నియోజకవర్గంలోని పలువురు వలంటీర్లు సోమవారం రాజీనామా పత్రాలను సచివాలయంలోని సెక్రటరీలకు అందజేశారు. తాడేపల్లి రూరల్‌పరిధిలోని పెనుమాకలో 43, మెల్లెంపూడిలో 12, ఇప్పటంలో 9, దుగ్గిరాల మండలం ఈమనిలో 10, రేవేంద్రపాడులో 12 మంది వలంటీర్లు రాజీనామా పత్రాలు అందజేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తరువాత వలంటీర్లుగా పనిచేస్తామని, మా ప్రాంతంలో గతంలో మేము ఎవరో ఎవరికీ తెలియదని ఇప్పుడు అందరూ ఆప్యాయంగా పలకరిస్తున్నారని, ఈ గౌరవం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే లభించిందని, ఆయన గెలుపు కోసం మేము కూడా సిద్ధపడి రాజీనామా చేస్తున్నామని వారు ప్రకటించారు.

మేరికపూడిలో..

ఫిరంగిపురం: మండలంలోని మేరికపూడిలో నలుగురు వలంటీర్లు తమ రాజీనామ పత్రాలు సోమవారం కార్యదర్శి కె.విష్ణువర్ధన్‌రావుకు అందజేశారు. రాజీనామాలు చేసినవారిలో శివారెడ్డి, మస్తాన్‌షరీఫ్, మస్తానయ్య, బాలాజీ ఉన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ

మంగళగిరి: రోడ్ల వెంట చెప్పులు కుట్టుకునేవారు, కొబ్బరి బోండాలు, తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకునే వారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జంబో గొడుగులు పంపిణీ చేశారు. సోమవారం నిడమర్రు రోడ్డులోని అరవింద స్కూలు ఆవరణలో నిర్వహించిన గొడుగుల పంపిణీ కార్యక్రమంలో సొసైటీ జిల్లా చైర్మన్ రామచంద్రరావు, తెనాలి చైర్‌పర్సన్ ఎం.భానుమతి, డీఎస్పీ మహబూబ్ బాషా, ట్రెజరర్ రవి శ్రీనివాస్, మంగళగిరి చైర్మన్ అనిల్ చక్రవర్తి, వైస్ చైర్మన్ గాజుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విశేష అలంకారణలో దుర్గామాత

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని విజయదుర్గా మాత ఆలయ వార్షికోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. మూడో రోజు సోమవారం ఉదయాన్నే ఆలయ అర్చకులు వి.రాజేంద్రశర్మ అమ్మకు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి కుంకుమ పూజలు చేశారు. మూడు రోజులుగా వేదపండితులు నిర్వహిస్తున్న గణపతి, చండీహోమాలు సందర్భంగా పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాలను ఆలయ చైర్మన్ వి.శివయ్య పర్యవేక్షించారు.

ఎస్‌ఆర్‌ఎంలో ఎన్‌ఎంఆర్ సెంటర్ ప్రారంభం

మంగళగిరి: మండలంలోని నీరుకొండ గ్రామంలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ఆవరణలో సోమవారం న్యూక్లియర్ మాగ్నెటిక్ రిసోనెన్స్(ఎన్‌ఎంఆర్) సెంటర్‌ను ఇండియన్ ఇనిస్టూట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(హైదరాబాద్) మాజీ డైరెక్టర్ డాక్టర్ మన్నేపల్లి లక్ష్మీకాంతం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌ఆర్‌ఎంలో పరిశోధనల పరంగా జరుగుతున్న అభివృద్ధి ప్రశంసనీయమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహించే ఉద్దేశంతో వివిధ రకాల గ్రాంట్‌లను మంజూరు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వ డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా మంజూరైన రూ.220 కోట్ల నిధులతో ఎన్‌ఎంఆర్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ వీసీ మనోజ్‌కుమార్ అరోరా, ప్రో వీసీ డాక్టర్ నారాయణరావు, డీన్లు మన్మాథన్, రంజిత్ థాపా, వినాయక్ సలహాదారు వజ్జా సాంబశివరావు, రిజిస్ట్రార్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.